18వ

సూర్య

www.suryaa.com

కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా

కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా

మంగళవారం,18 మార్చి 2025




## పది పరీక్షల విద్యార్థులకు ఆర్టీసీ బస్సు కేటాయింపు

- జి.మూలపొలం, వేమవరం విద్యార్థులకు సదుపాయం
- కలెక్టర్, డిఈవోలకు ధన్యవాదాలు తెలిపిన పలువురు




**ఐ.పోలవరం,మేజర్‌న్యూస్ :** పదో తరగతి పబ్లిక్ ఎగ్జామినేషన్స్ మార్చి 2025 సందర్భంగా జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ షలీమ్ భాష సహకారంతో జి.మూలపొలం నుంచి ఐ.పోలవరం వరకు ప్రత్యేకంగా పరీక్షల నిమిత్తం ఒక ఆర్టిసి బస్సుని జి.మూల పొలం విద్యార్థులకు, వేమవరం విద్యార్థులకు కేటాయించారు. వీరికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ ఎమ్మార్వో సిహెచ్ విజయశ్రీ మరియు ఎంపీడీవో డి.ఎల్.ఎస్. శర్మ, ఎంఈఓ-1 కొండారెడ్డి, ఎంఈఓ-2 సురేష్‌బాబు, జి.మూలపొలం ప్రధానోపాధ్యాయులు కే.జనార్దన్ రావు, మండల పెద్దలు అందరూ కలెక్టర్‌కి డీఈఓకి డిపో రీజినల్ మేనేజర్ డిపో మేనేజర్ అందరికీ ప్రత్యేకమైనటువంటి ధన్యవాదాలు తెలియజేశారు.

# పీజీఆర్ఎస్‌కు 404 అర్జీలు





**కాకినాడ, మేజర్‌న్యూస్ :** ప్రతివారం పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ప్రజల నుంచి అందుతున్న వినతులకు అధిక ప్రాధాన్యతనిచ్చి లబ్ధిదారుల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది.ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్..జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ. సత్యనారాయణ, కేఎస్ఈజెడ్ ఎస్డీసీ కెవీ.రామలక్ష్మి, సీపీవో పీ.త్రినాథ్, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసరావులతో కలిసి హాజరై, కాకినాడ జిల్లా నలుమూలలా నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు.ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలుఅందించాలనిఅధికారులను ఆదేశించారు .రెవిన్యూ, పింఛన్లు,బియ్యంకార్డు మంజూరు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, టిడ్కొ గృహాలు, ఇళ్ల స్థలాలు,భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, ఆక్రమణలు తొలిగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, సదరం సర్టిఫికేట్ మంజూరు వంటి అంశాలకు చెందిన మొత్తం-404 అర్జీలు అందాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన వినతులు ఎప్పటికప్పుడు పురస్కారింబడాలన్నారు.ఈ వినతులకు అధిక ప్రాధాన్యతనిచ్చి పరిష్కరానికి అధికారులు తగిన చర్యలు చేపట్టాలన్నారు. వివిధ శాఖల్లో నమోదైన అర్జీలపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అర్జీదారుని సమస్యకు తగిన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జీల పరిష్కార పురోగతిని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని

- తరువాయి 2లో..



## ప్రజాధనం నిరుపయోగం అయ్యే పనులను ఏ ప్రభుత్వం చేయకూడదు

-శాసనమండలి సభ్యులు వంక రవీంద్రనాథ్

**పెరవలి, మేజర్‌న్యూస్ :** ప్రజాధనాన్ని నిరుపయోగం చేసే పనులు ఏ ప్రభుత్వం అయినా చేయకూడదు అని శాసనమండలి సభ్యులు వంక రవీంద్రనాథ్ అన్నారు. మార్చి 17వ తేదీ సోమవారం ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో శాసనమండలి సభ్యులు వంకరవీంద్రనాథ్ మాట్లాడుతూ మునిసిపల్ మంత్రిత్వ శాఖను ఉద్దేశించి పలు సూచనలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగే స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

- తరువాయి 2లో..

## విద్యాప్రదాత,ఆపద్బంధువు స్వర్గీయ అల్లూరి బాపినీడు

-వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిమి హరిచరణ్

**కొవ్వూరు, మేజర్‌న్యూస్ :** కులం మతం జాతి వర్గం బేధాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తూ విద్యా ప్రదాతగా ఆపద్బాంధవుడుగా ప్రజలందరి మన్ననలను పొందిన మహనీయుడు స్వర్గీయ అల్లూరి బాపినీడు అని కొవ్వూరు నియోజక వర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిమి హరిచరణ్ అన్నారు. స్వర్గీయ అల్లూరి బాపినీడు 115వ జయంతి సందర్భంగా కొవ్వూరు పట్టణంలోని మెయిన్ రోడ్డు పుంతలో ముసలమ్మ గుడి వద్ద అల్లూరి బాపునీడు విగ్రహం వద్ద సోమవారం అవంతి ఫీడ్స్,ఆఫ్ ఫ్యాక్టరీస్ ఏబీఎన్ కాలేజ్ సిబ్బంది పట్టణ ప్రముఖులు కలిసి అల్లూరి బాపినీడు 115వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాపినీడు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రముఖులు మాట్లాడుతూఆనాటి కాలంలో కొవ్వూరు నియోజక వర్గంకు పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చిన మహోన్నత వ్యక్తి అల్లూరి బాపినీడు అని అన్నారు. ఎమ్మెల్యేగా జిల్లా పరిషత్ చైర్మన్‌గా విశిష్ట సేవలను అందించా



రని, ఎందరో పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కుటుంబాలలో వెలుగులు నింపిన మహనీయుడు అల్లూరి బాపినీడు అన్నారు. వారి ఆశయాలను వారి మనుమడు అల్లూరి ఇంద్ర కుమార్ అందిపుచ్చుకొని ప్రజాసేవయే లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో పరిమిహరిచరణ్ ,అనపర్తి గోపాల కృష్ణ,మొహంతి,జిఎం.వై.రామచంద్రం, ఎ.జి.ఎం.వి. అమ్మిరాజ్ చౌదరి,సీనియర్ మేనేజర్,హెచ్ఆర్ యలమటి కృష్ణారావు,పర్చేజ్ మేనేజర్ ఎం.రామ్మోహనరావు, కళాశాలప్రిన్సిపాల్ సి. హెచ్.చలపతి రావు, కెమిస్ట్రీ హెచ్ ఓడి వై.రమేష్, వైస్ ప్రిన్సిపల్ మరియు అవంతి ఫీడ్స్ స్టాఫ్ ఏబీఎన్ కాలేజ్ టీచింగ్ స్టాఫ్. తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై ఐటీడీఏ గ్రీవెన్స్‌లో వినతులు

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** స్థానిక ఐటిడిఎ కార్యాలయంలో సోమవారం వివిధశాఖల అధికారులతో ప్రజాసమస్యల పరిష్కారవేదిక(గ్రీవెన్స్) కార్యక్రమం రంపచోడవరం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్.కల్పశ్రీ,ఐటీడీఏ ఏపీవో జనరల్ డి.ఎన్.వి. రమణ నిర్వహించారు. ఈసందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ సింహాచలం మాట్లాడుతూ ఈవారం వివిధ సమస్యలపై 82 దరఖాస్తులు రావడం జరిగిందని ఆయన తెలిపారు. దేవీపట్నంమండలం నేలదోనెల పాడు గ్రామంలోని 400 ఎకరాల చెరువు (ఆవ)కు 56 కుటుంబాలు చేపలుపట్టుకొని జీవనం సాగిస్తున్నామని అదేవిధంగా 1987 సంవత్సరంలో తమ గ్రామానికి సంబంధించిన గిరిజనులు సొసైటీ రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందని తెలిపారు. కాగా ఈ 400 ఎకరాల ఆవకు రాజమండ్రి రూడా వారు టూరిజం ప్రాంతంగాఅభివృద్ధి చేయుటకు ప్రతిపాదనలు చేయుచున్నారని ఈ ప్రతిపాదనలు నిలుపుదల



చేయాలని కోరారు.ఈఆవలో గిరిజనులు సొసైటీ ద్వారా చేపలు పట్టుకొని జీవనం సాగించే విధంగా తమకు అవకాశం కల్పించాలని తుంబుడు పోతిరెడ్డి, వలల రామకృష్ణారెడ్డి, చదల దుర్గారెడ్డితో పాటు 50 మంది గిరిజనులు దరఖాస్తు సమర్పించారు. దేవీపట్నం మండలంలోని శరభవరం పంచాయతీ లోని 8 గ్రామాలకు ముసురుమిల్లి ప్రాజెక్టు ద్వారా సాగునీరు, త్రాగునీరు ఏర్పాటు చేయాలని మడకం శ్రీనివాసరావు దొర,

- తరువాయి 2లో..

# మధ్యాహ్న భోజనంలో మజ్జిగ పథకం ప్రారంభించిన ఎంపీపీ ప్రసాద్



**కడియం, మేజర్ న్యూస్ :** విద్యాలయాలు ఆధునిక దేవాలయాలని , పసివిద్యార్థులే దేవుళ్ళని కడియం మండల ప్రజపరిసద్ అధ్యక్షులు వెలుగుబంటి వెంకట సత్య ప్రసాద్ అన్నారు. సోమవారం ఆయన మధ్యాహ్నభోజన పథకంలో మజ్జిగ పథకాన్ని మండల పరిషద్ ప్రాధమిక పాఠశాల వేమగిరి తోట-1 నందు ప్రారంభించారు. ప్రభుత్వ సూచనల మేరకు ఏపథకం అమలు చేయాలన్న ఈ పాఠశాల ప్రధానోపాద్యాయులుకే.జయరాజు ముందుంటారన్నారు. తొలుత ఈ పాఠశాలకు విచ్చేసిన ఎంపీపీ ప్రసాద్‌ను పాఠశాల తరపున ఉపాధ్యాయులు దుశ్శాలువా పూలమాలలతో సత్కరించారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు దాతల సహకారము , స్వయంగా పాఠశాల ఉపాధ్యాయులు సహకారంతో వేసవి పూర్తయ్యేవరకు విద్యార్థులకు మజ్జిగను మధ్యాహ్న భోజనం లో అందిస్తామని ఎచ్.ఎం. జయరాజు అన్నారు . 2022- 23 సంవత్సరం నుండీ ఒంటిపూట సెలవుల్లో అప్పటి మండల విద్యాశాఖాధికారి వి.లజపతిరాయ్ ప్రారంభించిన ఈ విధానాన్ని కొనసాగిస్తున్నామన్నారు. మజ్జిగతోపాటు పారంభం రోజున మిడ్ డే మీల్ వారు మెనూతోపాటు సమకూర్చిన చికెన్ కూరను జనసేన నాయకులు జిమ్మి వడ్డించారు. పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ దంగేటి సాయికృష్ణ అందించిన నేతి స్వీట్స్‌ను నాయకులు విద్యార్థులందరికీ అందజేయసారు. ప్రధానోపాధ్యాయులు జయరాజు పుట్టినరోజు సందర్భంగా వారి సేవలను ప్రశంసిస్తూ ఉపాధ్యాయుల తరపున మండలాధ్యక్షులు సత్యప్రసాద్ మాజీ ప్రస్తుత మండల విద్యాశాఖాధికారులు ఉండ్రాజవరపు లజపతిరాయ్, ఎం.ఎస్.మణికుమార, వై.నాగేశ్వరరావు వేమగిరి గ్రామము తరపున టి.డీ .పీ. గ్రామకమిటీ అధ్యక్షులు గుత్తుల ముత్యం తదితర నాయకులూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సహోపాధ్యాయులు సమకూర్చిన బర్త్ డే కేక్ ను కట్ చేయించి, అతిధులు విద్యార్థులందరకు పంపిణీ చేసారు. ముందుగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, విద్యాశాఖామంత్రి నారా లోకేష్‌బాబు ల చిత్ర పటాలను మండల పరిషద్ అధ్యక్షులు వెలుగుబంటి సత్యప్రసాద్ ఆవిష్కరించారు. పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలను నాయకులు అలరించాయి. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సత్య ప్రసాద్ తోపాటు తెలుగుదేశం పార్టీ వేమగిరి గ్రామా కమిటీ అధ్యక్షులు గుత్తుల కృష్ణ (ముత్యం), జనసేన పార్టీ నాయకులు, దామిరెడ్డి పల్లి సర్పంచ్ ముద్రగడ వీరేష్ (జమ్మి), టి.డి.పి. వేమగిరి నాయకులు సురపురెడ్డి జానకిరామ్, పాఠశాల తలిదండ్రుల కమిటీ అధ్యక్షులు దంగేటి సాయి కృష్ణ, మాజీ ప్రస్తుత మండల విద్యాశాఖాధికారులు ఉండ్రాజవరపు లజపతిరాయ్, ఎం.ఎస్.మనికుమార్, వై.నాగేశ్వరరావు, సర్వశిక్షా అసిస్టెంట్ ఇంజనీర్ వీరభద్రరావు, సహోపాధ్యాయులు యాతం నాగమణి, ఎస్.సతీష్ బాబు, సి.ఆర్.పీ. వెంకటేష్, అకౌంటెంట్ రమణ, గ్రామపెద్దలు, విద్య కమిటీ సభ్యులు, విద్యార్థి తల్లిదండ్రులు, టీచర్ల తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 7 అర్జీలు




**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి 7 అర్జీలు వచ్చినట్లు అసిస్టెంట్ కలెక్టర్ హెచ్.ఎస్.భావన, ఆర్డీఓ కె.శ్రీరమణిలు తెలిపారు. వీటిలో భూ సమస్యలకు 4, ఇరిగేషన్‌కు ఒకటి, విద్యుత్ సమస్యలకు 2 అర్జీలు వచ్చాయని, ఈ అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని వారు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఓ కార్యాలయ ఏఓ మైథిలి, హౌసింగ్ ఏఇ రవిశంకర్, హెచ్‌డబ్ల్యూఓ అబ్బులు, డివిజన్‌లోని వివిధ శాఖల డివిజన్ స్థాయి అధికారులు, డిటి భానుకుమార్, నారాయణ, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

# డయల్ యువర్ కమీషనర్‌కు రెండు అర్జీలు



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** సోమవారం పెద్దాపురం పురపాలక సంఘ కార్యాలయంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహించిన డయల్ యువర్ కమీషనర్, ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి రెండు అర్జీలు వచ్చినట్లు మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ డయల్ యువర్ కమీషనర్, ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ అధికారులకు ఆమె ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ యు.జ్యోతిరాణి, ఆర్వో వేదుల చంద్రశేఖరం, టిపిఓ చింతా ఫణికుమార్, ఆర్ఐ గంగాధరరావు, సిబ్బంది వెంకటలక్ష్మి, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నన్నయ హెల్త్ సెంటర్ అభివృద్ధికి 15 లక్షలు విరాళం




**రాజానగరం, మేజర్ న్యూస్ :** ఆదికవి నన్నయ యూనివర్సిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధికి తోట హరిబాబు జ్ఞాపకార్థం వారి కుమారుడు డా.తోట సుబ్రహ్మణ్యం రూ. 15 లక్షలు విరాళంగా ప్రకటించినట్లు వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ తెలిపారు. కాకినాడ కు చెందిన ఎలైట్ నేచురల్ ఆయిల్స్ అండ్ ఫ్యూయెల్స్ ప్రైవేటు లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ టి.సుబ్రహ్మణ్యం సోమవారం ఆదికవి నన్నయ యూనివర్సిటీలో జరిగిన అంతర్జాతీయ సెమినార్ కు హాజరయ్యారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ తో విశ్వవిద్యాలయ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై ఆయన చర్చించారు.

యూనివర్సిటీలోని హెల్త్ సెంటర్ అభివృద్ధికి తన వంతు సహాయంగా రూ. 15 లక్షలు విరాలంగా ఆయన ప్రకటించారు. దీనిపై వీసీ స్పందించి అంతర్జాతీయ సదస్సులో సుబ్రహ్మణ్యం దాతృత్వాన్ని ప్రశంసించారు. అతిథిగా వచ్చిన సుబ్రహ్మణ్యం రూ. 15 లక్షలు విరాళంగా ప్రకటించడం గొప్ప విషయం అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీలోని హెల్త్ సెంటర్ ను విస్తరించి అభివృద్ధి చేయడానికి ఈ నిధులు ఉపయోగిస్తామన్నారు. మనకు ఉన్న దానిలో గుప్పెడు ఇతరులకు ఇస్తే దేవుడు మనకు మరింత ఇస్తారని చెప్పారు. సుబ్రహ్మణ్యం మంచి మనస్సుకు విశ్వవిద్యాలయం తరుపున ఆయన్ను సన్మానించి వీసీ అభినందించారు.

# పీజీఆర్ఎస్‌కు 404 అర్జీలు

మొదటిపేజి తరువాయి

జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజా భాగస్వామ్యంతో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడంతో పాటు ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులపై ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో వ్యవసాయ శాఖ, రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో కాకినాడ కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక వద్ద ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేశారు. ప్రకృతి వ్యవసాయం కింద సాగు చేసిన వివిధ రకాల కూరగాయలు,ఆకుకూరలు, మిల్లెట్స్, పండ్లు ఈ స్టాల్‌లో ఉంచారు.కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాధనం నిరుపయోగం అయ్యే పనులను ఏ ప్రభుత్వం చేయకూడదు

మొదటిపేజి తరువాయి

చేతుల మీదుగా తణుకులో గత వారం ప్రారంభించారని అయితేతగిన వనరులు, పరికరాలు, డంపింగ్‌యార్డ్‌కు తగిన స్థలం లేకపోతే ప్రభుత్వంఆశించిన ఫలితాలురావు అన్నారు.గత ప్రభుత్వం స్వచ్ఛభారత్ 2.0లో కొనుగోలుచేసిన 4000 క్లాప్ (క్లీన్ ఆంధ్ర ప్రదేశ్)వాహనాలను ఉపయోగించుకోవాలి అన్నారు.రూ350 కోట్ల రూపాయలతో కొనుగోలుచేసిన గార్బేజ్ కలెక్షన్ వాహనాలను నిరుపయోగంగా ఉంచితేపాడైపోతాయి కావున వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పబ్లిక్ ప్రైవేట్ పార్టిసిపేషన్లో అనేక కార్యక్రమాలు చేస్తున్న ప్రభుత్వం పారిశుద్ధ్య నిర్వహణ కూడా పిపిపి మోడ్ లో చేస్తే ప్రజలకు మేలుజరుగుతుంది అన్నారు. మునిస్పాలిటీస్ లో తగిన సిబ్బంది లేని కారణంగా ప్రైవేట్‌గా పారిశుద్ధ కార్మికులను తీసుకొనితగినక్లాప్ వాహనాల్ని ఉపయోగించుకొని, కాంట్రాక్టు విధానంలో నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# సమస్యలపై ఐటీడీఏ గ్రీవెన్స్‌లో వినతులు

మొదటిపేజి తరువాయి

కుంజం తాతాజీ దొర, కొమరం నాగబాబు దొర దరఖాస్తు సమర్పించారు. వై.రామవరం మండలం మంగంపాడు గ్రామంలో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన భవన పనులు ప్రారంభించి మధ్యలో నిలిపి వేయడం జరిగిందని వెంటనే పీహెచ్‌సి భవన నిర్మాణం ప్రారంభించి పనులు పూర్తి చేయాలని సారంకోట అబ్బాయ్ రెడ్డి,నైని లచ్చిరెడ్డి దరఖాస్తు సమర్పించారు. వై.రామవరం మండలంమంగంపాడు పంచాయతీ లోని పివి టీజీలకు గ్రామ సభల ద్వారా తీర్మానాలు చేసి పక్క నివాస గృహాలు ఏర్పాటు చేయాలని నైని. లచ్చిరెడ్డి దరఖాస్తు సమర్పించారు. అడ్డతీగల మండలం భీముడుపాకల గ్రామంలో తనభూసమస్య పరిష్కరించాలని జి.అత్యాయమ్మ దరఖాస్తు సమర్పించారు. ఇంకా వివిధ సమస్యలపై పలువురు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్,గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ యం.రుక్మాండయ్య, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, ఎడియం అండ్ హెచ్ఓ డాక్టర్ జి.శిరీష, డిఎల్డిఓ కె. కోటేశ్వరరావు, ఏరియా ఆసుపత్రి ఆర్ఎం డాక్టర్ వెంకట ఇందిర, డిఎల్పిఓ నరసింహారావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికుమార్, తాసిల్దార్ పి.రామకృష్ణ, ఎంపీడీవో యస్.శ్రీనివాసరావు దొర, పిహెచ్ఓ కె.చిట్టిబాబు, పిఏఓ ఎల్.రాంబాబు, ఏడిఏ సిహెచ్.కె.వి.చౌదరి, వెలుగు డిపిఎం అపర్ణ, ఏయంఓ విజయభాస్కర్, జిసిసి డిఎం జి.పార్వతీశ్వరరావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, పి.వెంకటరమణ, సుబ్బారావు, శ్రీనివాసరావు, డిప్యూటీ సర్వే ఆఫ్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, డిడి ఆఫీస్ సూపర్డెంట్ బి.కిషోర్ పాల్గొన్నారు.

# పోలేరమ్మకు రజత కిరీటం సమర్పణ

**ఆలమూరు, మేజర్ న్యూస్ :** పెదపళ్ళ గ్రామదేవత పోలేరమ్మ అమ్మవారికి గ్రామానికి చెందిన జాస్తి వంశీకులు వెండి కిరీటాన్ని సమర్పించారు. రూ.2.7లక్షలు విలువైన వెండితో రూపొందించిన ఈ కిరీటాన్ని సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి సమర్పించారు. కీ. శే జాస్తి సుబ్బన్న, లక్ష్మి నరసమ్మ, సూరన్న,సత్యవతి, శ్రీరాములు సూరమ్మ దంపతులు, వారసులు అందరూ కలిసి ఈ కిరీటాన్ని తయారు చేయించి అమ్మవారికి అలంకరింపచేశారు. కార్యక్రమంలో జాస్తి భాస్కరరావు, వీర్రాజు, దాసరి శారదాదేవి, జాస్తి వెంకటేశ్వరరావు, జాస్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ కిరీటాను బహూకరించిన జాస్తి భాస్కరరావుకు జనసేన నాయకులు చింతలూరు నీటి సంఘం అధ్యక్షులు రైతు ఉత్తమ సేవ అవార్డు గ్రహీత గారపాటి శ్రీనివాస్ కుటుంబ సభ్యులను చిరు సత్కారం చేసి అభినందించారు.

# జేఎన్టీయూకేను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి - గవర్నర్





**కాకినాడ, మేజర్ న్యూస్ :** జెఎన్టియుకె కాకినాడ విశ్వవిద్యాలయంను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని కులపతి, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ సూచించారు. జేఎన్టీయుకే ఉపకులపతి ప్రొ. సి.ఎస్.ఆర్.కె.ప్రసాద్ రాష్ట్ర గవర్నర్ మరియు ఛాన్సలర్ ఎస్.అబ్దుల్ నజీర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. సోమవారం విజయవాడలోని రాజ్‌భవన్‌లో జెఎన్టియుకె ఉపకులపతి ప్రొ. సి.ఎస్.ఆర్.కె.ప్రసాద్ ఉపకులపతిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా గవర్నర్ & ఛాన్సలర్ ఎస్.అబ్దుల్ నజీర్ ని కలిసి యూనివర్శిటీలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, విద్యాపరమైన అంశాలు మరియు త్వరలో నిర్వహించనున్న విశ్వవిద్యాలయ స్నాతకోత్సవ వేడుకల నిర్వహణపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా గవర్నర్ & ఛాన్సలర్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో జెఎన్టియుకె యూనివర్శిటీకి ప్రత్యేక గుర్తింపు ఉందని, సాంకేతిక విద్యలో రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలకు, విద్యా సంస్థలకు ఆదర్శంగా ఉండేలా తీర్చిదిద్దాలన్నారు. యూనివర్శిటీలో చేపడుతున్న మౌలిక వసతుల కల్పన, భవన నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. సాంకేతిక రంగంలో మరిన్ని పరిశోధనలు చేపట్టేలా అధ్యాపకులను, రీసెర్చ్ స్కాలర్స్ను, పిజి విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు.

త్వరలో జెఎన్టియుకె విశ్వవి ద్యాలయ 11వ స్నాతకోత్సవ వేడుకలను నిర్వహించనున్నామని ఉపకులపతి ప్రొ. సి.ఎస్.ఆర్.కె.ప్రసాద్ గవర్నర్ & ఛాన్సలర్ అబ్దుల్ నజీర్‌కి వివరించారు. జెఎన్టియుకె యూనివర్శిటీలో విద్యార్థుల సౌకర్యార్థం మౌలిక వసతులు, రహదారులు మరియు డ్రైనేజీ వ్యవస్థను త్వరితగతిన పూర్తిచేయనున్నామన్నారు. అందరి సమిష్టి కృషితో జెఎన్టియుకె యూనివర్శిటీని అభివృద్ధిపథంలో పయనింపజేస్తామన్నారు.

# ఏప్రిల్ 11 నుండి శ్రీవారి బ్రహ్మోత్సవాలు



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరంలో నారాయణగిరి ద్వారకాతిరుమల దేవస్థానం వారి దత్తత దేవాలయం శ్రీ భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో వచ్చేనెల 11/04/2025 నుండి ప్రారంభమై 16/04/2025 వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. ఆలయ ఈఓ ఎన్.వి.ఎస్.ఎస్.మూర్తి, చైర్మన్ సుధాకర్ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు జరుగుతాయని ఆలయ పూజారి ఎ.వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం విఘ్నేశ్వరుని బియ్యం కట్టుట, పెళ్ళి రాటవేయుట, పసుపు ధంచుట కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు శీతంశెట్టి వేంకటేశ్వ రరావు, అన్నవరం దేవస్థానం బోర్డు మాజీ సభ్యురాలు కారుకోడి పూజ, విశ్వహిందు పరిషత్ కార్యవర్గ సభ్యులు, ధర్మ ప్రచార భక్త మండలి సభ్యులు, గ్రామభక్తులు, నల్లమిల్లి వేంకటరామారెడ్డి పాల్గొన్నారని ఆలయ అర్చకులు అద్దంకి వేంకటేశ్వరరావు తెలియజేశారు. బ్రహ్మో త్సవాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీవారి కృపకు పాత్రులు కావాలని రంపచోడవరం ధర్మ ప్రచార భక్త మండలి సమన్వయ కర్త నల్లమిల్లి వేంకట రామారెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ఆదిత్య కళాశాల ఎమ్మెస్సీ కెమిస్ట్రీ విద్యార్థులకు రీసెర్చ్ మెథడాలజీ పై సెమినార్



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఎమ్మెస్సీ విద్యార్థులకు చిరల్ సింథసిస్ - రీసెర్చ్ మెథడాలజీ పై సెమినార్ నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాల రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో చిరల్ సింథసిస్ - రీసెర్చ్ మెథడాలజీ పై సెమినార్ జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డాక్టర్ నాయుడు మాట్లాడుతూ మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా విద్యార్థులు నూతన అంశాలను తెలుసుకోవాలని, పరిశోధన రంగంలో ఉత్తమ స్థితిని పొందాలని అన్నారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ బి జగన్మోహన్ రెడ్డి చిరల్ సింథసిస్ - రీసెర్చ్ మెథడాలజీ పై అవగాహన కల్పించారు. ప్రయోగశాలలో విద్యార్థులు నేర్చుకోవాల్సిన అంశాలను, తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈ రంగంలో ఉన్న ఉద్యోగ అవకాశాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కెమిస్ట్రీ విభాగాన్ని ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ మరియు పీజీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇన్చార్జ్ మూర్తి, కెమిస్ట్రీ విభాగాధిపతి కె.సురేష్ కుమార్ , అధ్యాపకులు వి సోమేశ్వరరావు, కె.నాగు, కె.వీరబాబు ,బి.దివ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

### గడ్డి మందు సేవించిన యువతి వైద్యం పొందుతూ మృతి - ఎస్ఐ చినబాబు



రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మండలంలోని అమీనాబాద్ కాలనీకి చెందిన రావుల సంజన ప్రియ(19) కాకినాడ జిజిహెచ్‌లో వైద్యం పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందినట్లు ఎస్ ఐ చిన బాబు తెలిపారు. సంజన ప్రియ వంట చేయకుండా టీవీ చూస్తూ ఉంటుందని గత రెండు రోజుల క్రితం తల్లిదండ్రులు మందలించ చడంతో ఆవేశంలో సంజన ప్రియ గడ్డి మందు సేవించగా స్థానిక పి హెచ్ సి కి తరలించడం జరిగింది. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కాకినాడ తరలించగా వైద్యం పొందుతూ సంజన ప్రియామృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. పీఎం అనంతరం మృతదేహం బంధువులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేశామన్నారు.

## 10వ తరగతి పరీక్షకు 459 మంది విద్యార్థులు హాజరు

**- ముగ్గురు గైర్హాజరు - ఎంఈఓ సూరయ్య రెడ్డి**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని సోమవారం జరిగిన 10వ తరగతి తెలుగు పరీక్షకు 459 మంది విద్యార్థులు హాజరై ముగ్గురు విద్యార్థులు గైర్హాజరైనట్లు ఎం ఈ ఓ సూరయ్య రెడ్డితెలిపారు. రాజవొమ్మంగి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు 156 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా ఒక్క విద్యార్థి, జడ్డంగి బాలికల ఆశ్రమ పాఠశాల నందు 95 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా ఇరువురు విద్యార్థులు ఆబ్సెంట్ అయినట్టు ఎం ఈ ఓ తెలిపారు.రాజవొమ్మంగి బాలుర ఆశ్రమ పాఠశాలనందు 128 మంది, సింగంపల్లి బాలికల ఆశ్రమ పాఠశాల నందు 83 మంది విద్యార్థులు ఆబ్సెంట్ కాకుండా పరీక్షలు రాసినట్లు ఎంఈఓ సూరయ్య రెడ్డితెలిపారు. పరీక్ష హాల్లో స్లిప్పులు తో పట్టుబడినా మాల్ ప్రాక్టీస్‌కి పాల్ పడినా మూడు ఏళ్ల పాటు డిబార్ చేయడం జరుగుతుందని అలానే పరీక్ష హాల్లోకి వాటర్ బాటిల్స్, పోచ్‌లు, సెల్ ఫోన్లు అనుమతించబడవని బాలుర ఆశ్రమ పాఠశాల చీఫ్ సూపరెంటెంట్ ఆనంద్ బాబు అన్నారు. జిల్లా పరిషత్ హై స్కూల్ నందు నలుగురు దివ్యాంగులు పరీక్షలు వ్రాయడం జరిగింది.


## పెద్దాపురం పురపాలక సంఘం

ఆర్.ఒ.సి. నెం.: 39/2025-ఎ2 తేదీ : 17.03.2025

బహిరంగ వేలం నోటీసు (రెండవ నోటీసు)

2025-26 ఆర్థిక సంవత్సరమునకు అనగా ది. 01.04.2025 నుండి ది. 31.03.2026 వరకు పెద్దాపురం పురపాలక సంఘ పరిధిలో 1) రోడ్ మార్జిన్ల యందు, రోజువారీ మార్కెట్, వారపు సంత మార్కెట్ మరియు తీర్థ సమయముల యందు రుసుము వసూలు చేసుకొను గుత్త హక్కు కొరకు 2) మేకల కబేళా యందు రుసుము వసూలు చేసుకొను గుత్త హక్కు కొరకు గెజిట్ నెం.8/2025, తేదీ : 03.02.2025లో గల షరతుల ప్రకారం ది. 20.03.2025 అనగా గురువారం ఉదయం 11:00 గంటల నుండి పురపాలక సంఘ కార్యాలయపు ఆవరణములో బహిరంగ వేలము పాటలు నిర్వహించబడును. సదరు వేలములో పాల్గొనదలచిన వారు పాట వివరముల కొరకు కార్యాలయము పని చేయు వేళలో రెవెన్యూ విభాగం నందు సంప్రదించవలెను.

సం./- కె.వి.పద్మావతి
కమిషనర్,
పెద్దాపురం పురపాలక సంఘం

# నాన్ టీచింగ్ సిబ్బందికి 'టాలీ'పై శిక్షణా కార్యక్రమం





**కాకినాడ,మేజర్‌న్యూస్ :** జెఎన్‌టియుకె ప్రాంగణంలో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ సెంటర్ (ఎఫ్‌డిసి) ఆధ్వర్యంలో యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) పరిపాలనా భవనంలోని పిజి రీసెర్చ్ ల్యాబ్ నందు వారం రోజులపాటు జెఎన్‌టియుకె మరియు యుసిఇకె నాన్ టీచింగ్ సిబ్బందికి 'టాలీ'పై నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమం సోమవారం ఉదయం ప్రారంభమైంది. యుసిఇకె సెమినార్ హాలులో నిర్వహించినప్రారంభోత్సవ కార్యక్రమానికి ఓఎస్‌డి&సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొ.డి.కోటేశ్వరరావు ముఖ్యఅతిథిగా విచ్చేయగా గౌరవ అతిథులుగా ఆర్&డిడైరెక్టర్ మరియు ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్ర, జాయింట్ రిజిస్ట్రార్ జి.జోగారావులు విచ్చేశారు.

ఎఫ్‌డిసి డైరెక్టర్ ప్రొ.పి.సుబ్బారావు అధ్యక్షతన జరిగినఈశిక్షణా కార్యక్రమానికి కాకినాడలోని విక్రమాదిత్య &అసోసియేట్స్ ప్రతినిధి టి.భాను పృధ్వీరాజ్ రీసోర్స్‌పర్సన్‌గా వ్యవహరిస్తుండగా ఎస్ఐటి అసిస్టెంట్ ప్రొఫెసర్ విజికె.కశ్యప్,సిఎస్ఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ కె.రఘురామ్‌లు కో-ఆర్డినేటర్‌లుగా వ్యవహరిస్తున్నారు.ఈ సందర్భంగా ఓఎస్‌డి ప్రొ.డి.కోటేశ్వరరావు మాట్లాడుతూ ఒక సంస్థ అభివృద్ధి చెందేందుకు అందరూ కలిసి సమర్ధవంతంగా పనిచేసినపుడే ఆ సంస్థకు మంచి పేరు వస్తుందన్నారు. ప్రస్తుత సాంకేతికత యుగంలో సమాచార నిర్వహణ అంతా డిజిటలైజ్ అవుతుందని,దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతీ ఒక్కరు టాలీ సాఫ్ట్‌వేర్‌పై పట్టు సాధించి అకౌంట్స్ విభాగంలో జవాబుదారీతనం, పారదర్శకత ఉండేలా చూడాలన్నారు. అకౌంట్స్ ద్వారా ఒక సంస్థ యొక్క నిజాయితీ కనిపిస్తుందన్నారు. టాలీ సాఫ్ట్‌వేర్ ద్వారా అకౌంట్స్ విభాగాన్ని డిజిటలైజేషన్ చేయడం ద్వారా సమయం ఆదా అవుతుందన్నారు.

ఆర్&డి డైరెక్టర్ మరియు ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్ర మాట్లాడుతూ విశ్వవిద్యాలయ అభివృద్ధిలో ప్రతీ ఒక్కరు బాధ్యతగా తమ వంతు పాత్ర పోషిస్తున్నారన్నారు. యూనివర్శిటీ యొక్క వనరులను వినియోగిస్తున్నప్పుడు జవాబుదారీతనం ఉండేందుకు టాలీ సాఫ్ట్‌వేర్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం ఒక మంచి అవకాశం అని, దీన్ని ప్రతీ ఒక్కరు సద్వినియోగపర్చుకుని సంస్థ అభివృద్ధికి మరింత కృషి చేయాలన్నారు. ఏదైనా ఒక సంస్థకు డేటా నిర్వహణ చాలా ముఖ్యమని, క్రింది స్థాయి సిబ్బంది తమ విభాగంలోని డేటాను సక్రమంగా నిర్వహిస్తే ఏ సమయంలో ఎటువంటి సమాచారాన్ని అయినా తక్కువ వ్యవధిలో అందజేయగలమన్నారు.ఎఫ్‌డిసి డైరెక్టర్ ప్రొ.పి.సుబ్బారావు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన అంశాలను నేర్చుకోవాలన్నారు.

ఒక వ్యవస్థ యొక్క అభివృద్ధి క్రిందిస్థాయిలో పనిచేస్తున్న వారిపై ఆధారపడి ఉంటుందన్నారు. వారంరోజులపాటు నిర్వహించేటాలీ శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగపర్చుకుని అవగాహన పెంపొందించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్ట్రార్‌లు, అసిస్టెంట్ రిజిస్ట్రార్‌లు, సూపరింటెండెంట్‌లు, సీనియర్ అసిస్టెంట్‌లు, జూనియర్ అసిస్టెంట్‌లు, రీసోర్స్‌పర్సన్‌లు తదితరులు పాల్గొన్నారు.

# జగ్గంపేట మండల పరిధిలో పది పరీక్షలకు 1,146 మంది విద్యార్థులు హాజరు



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా జగ్గంపేటలో పదవ తరగతి పరీక్షలు రాసేందుకు తొలిరోజు విద్యార్థినీ,విద్యార్థులు గంట ముందే పరీక్షా కేంద్రాలకు హాజరయ్యారు. జగ్గంపేటలోని ప్రభుత్వం ఉన్నత పాఠశాల, శ్రీచైతన్య, భాష్యం, శ్రీ స్వామి వివేకానంద స్కూళ్లతో పాటు జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు పరీక్షా కేంద్రాల పొద్దునుంచి విద్యార్థులు పరీక్ష హాలకు చేరుకున్నారు. పరీక్షలు రాసేందుకు వచ్చిన విద్యార్థులను హాల్ టికెట్, ఇతర వస్తువులు ఏమైనా తీసుకువచ్చారా అనే అంశంపై గేటు వద్ద ఇన్విజిలేటర్, పోలీసులు తనిఖీలు నిర్వహించి విద్యార్థులను లోపటికి అనుమతి ఇచ్చారు. జగ్గంపేట మండల పరిధిలో 1,146 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని ఎంఈఓ ఆర్ స్వామి తెలిపారు. అదేవిధంగా జగంపేట నియోజకవర్గం లోని కిర్లంపూడి, గండేపల్లి, జగ్గంపేట మండలం లో పదో తరగతి పరీక్షలకు రాసేందుకు విద్యార్థులు హాజరయ్యారు.

# విశ్రాంత ఉద్యోగులకు వేతన సవరణ కమిటీ వేయాలి...

## - తాత్కాలిక భృతి ప్రకటించాలి...



**ధవళేశ్వరం,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పిలుపు మేరకు తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ ప్రశాంతికి కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. విశ్రాంత ఉద్యోగులకు 1-7-2023 నుండి పన్నెండవ వేతన సవరణ కమిటీ వేయాలని, తాత్కాలిక భృతి ప్రకటించాలని, పెరుగుతున్న నిత్యావసరాల ధరలు ద్రుష్టిలో పెట్టుకొని కరువుబత్యం బకాయిలు చెల్లించాలని, వైద్యం అందక, నగదు చెల్లించలేక పెన్షనర్లు పడుతున్న ఇబ్బందులు గ్రహించి నగదు రహిత వైద్య సేవలు అందించాలని, చంద్రబాబు నాయుడు గతం లో ముఖ్యమంత్రి వున్నప్పుడు 70 ఏళ్ళు నిండిన వారికి పది,75 ఏళ్ళు నిండిన వారికి పదిహేను శాతం అదనపు క్వాంటమ్ చెల్లించేవారు తర్వాత వచ్చిన జగన్ ప్రభుత్వం అన్ని విధాలుగా కోతలు విధించారు, దయచేసి గతంలో మీరు చెల్లించిన క్వాంటమ్ తిరిగి పునరుద్దరించాలని మరియు విశ్రాంత ఉద్యోగస్తులు సమస్యలను పరిష్కరించాలని కలెక్టరు కు వినతిపత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో తూర్పు గోదావరి జిల్లా అద్యక్షులు పల్లా సత్యనారాయణ మూర్తి, ప్రధాన కార్యదర్శి బండి సూర్య ప్రకాశరావు, జిల్లా నాయకులు కామేశ్వర శర్మ, ధవళేశ్వరం నుండి యర్రమోతు ధర్మరాజు దాసరి సాయిబాబు, బండారు రవీంద్ర, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వి.వెంకటేశ్వర్లు, సుబ్బారావు, సూర్యారావు, వెంకట రత్నం, శ్రీరంగం వెంకటేశ్వరరావు, జి.కొండలరావు, జిల్లాలో వివిధ యూనిట్ల నుండి వచ్చిన నాయకులు, పెన్షనర్లు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో మూడు పరీక్ష కేంద్రాల్లో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా సాగాయి. మూడు పరీక్ష కేంద్రాల్లోనూ 563 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు మండల విద్యాశాఖ అధికారులు వరప్రసాద్, పచ్చ సాహెబ్ తెలిపారు. మండల కేంద్రం ఆత్రేయపురంలోని మహాత్మా గాంధీ ఎయిడెడ్ ఉన్నత పాఠశాల, ర్యాలీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పేరవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్షలు రాసేందుకు 567 మంది విద్యార్థులకు హాల్ టికెట్లు మంజూరు చేయగా 563 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. నూటికి 99.29 శాతం హాజరుగా నమోదు అయిందని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, మాస్ కాపీయింగ్ జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు మధ్య మొదటిరోజు పరీక్షలు ప్రశాంతంగా సాగాయని తెలిపారు. 567 మంది రెగ్యులర్ విద్యార్థులలో 563 మంది హాజరు కాగా, ర్యాలీ సెంటర్లో 229 మందికి 227 మంది, మహాత్మా గాంధీ ఎయిడెడ్ ఉన్నత పాఠశాల సెంటర్లలో 194 మందికి 194 మంది, జి.ప.ఉన్నత పాఠశాల, పేరవరం సెంటర్లో 144 మందికి 142 విద్యార్థులు హాజరయ్యారని మండల విద్యా శాఖాధికారులు తెలిపారు.

## నడుపల్లి వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించిన సర్పంచ్ బీర సత్యవేణి రాజు



**పెరవలి,మేజర్‌న్యూస్ :** నడిపల్లి సచివాలయం పరిధిలో జలజీవన మి షన్ భాగంలో 65 లక్షలు రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను మార్చి 17వ తేదీ సోమవారం గ్రామ సర్పంచ్ బీర సత్యవేణి రాజు, ఉప సర్పంచ్ అన్నమనీడి రవీంద్రనాథ్ చౌదరి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ త్రిమూర్తులు ఇతర ఉన్నత అధి కారులు పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బీర సత్యవేణి రా జు మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర పర్యాటక సినిమా టోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కందుల దుర్గేష్ ఆదేశాల మేరకు వాట ర్ ట్యాంక్ నిర్మాణ పనులు శరవేగముగా జరుగుచున్నవి అన్నారు

## కిరణ్ కంటి ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ చంద్రశేఖర్‌కు సత్కారం



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట మండలం హుస్సేన్ పురం గ్రామంలో ఈ నెల 2వ తేదీన శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి మరియు చల్లా బుజ్జి ఆధ్వర్యంలో జరిగిన ఉచిత కంటి ఆపరేషన్లు దాదాపు 55 మందికి అత్యధిక సంఖ్యలో మరియు సుమారు 200 మందికి కంటి పరీక్షలు మరియు మందులను ఇవ్వడంలో ఈ ఉచిత కంటి క్యాంప్ ఎంతో విజయవంతంగా నిర్వహించడంలో హుస్సేన్ పురం గ్రామానికి చెందిన గ్రామ పెద్దలను మరియు యువకులను ప్రత్యేకంగా శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రులకు పిలిపించి అభినందిం చిన శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ పద్మశ్రీ డాక్టర్ సంకురాత్రి చంద్రశేఖర్‌కు చల్లా బుజ్జి చేతులు మీదుగా దుస్సలువ కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఇటువంటి కార్యక్రమాలు మీ గ్రామంలో మరిన్ని జరగాలని మా సంస్థ యొక్క పూర్తి సహాయ సహకారాలు మీ హుస్సేన్ పురం గ్రామానికి అందజేస్తామని హామీ ఇచ్చారు.

# ఉత్సాహంగా ప్రారంభమైన ఆదిత్య ప్రో కార్టింగ్ ఎండురన్స్ ఛాంపియన్ షిప్ - 2025



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** ఆదిత్య విశ్వవిద్యాలయంలో ఆదిత్య ప్రో కార్టింగ్ ఎండురన్స్ "ఛాంపియన్ షిప్ 2025 సీజన్-5" పోటీలు ఉత్సాహంగా ప్రారంభమైనాయి అని ఆదిత్య విశ్వవిద్యాలయం డిప్యూటీ ప్రో -ఛాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి తెలియజేశారు. మన రాష్ట్రం గల ఇంజనీరింగ్ కళాశాలల నుండి మరియు తమిళనాడు రాష్ట్రం నుంచి ఈ ఛాంపియన్ షిప్ పోటీల్లో 13 టీమ్ లు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో డా. ఎం. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పోటీలలో పాల్గొన్న టీమ్ లకు శుభాకాంక్షలు తెలిపారు. వైస్ ఛాన్సలర్ డా. ఎం.బి. శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా విద్యార్థులకు టీమ్ స్పిరిట్ లభిస్తుందని ఒకరి అభిప్రాయాలను ఒకరు గౌరవించడం నేర్చుకోవడం జరుగుతుందని పోటీలు అనగా ఏవరో ఒకరు విజేతగా నిలుస్తారు అయితే పోటీలో పాల్గొనడమే గొప్ప అవకాశం అని ఇటువంటి చక్కటి పోటీలను ఎంతో వ్యయప్రయాసలకు ఓర్చి నిర్వహిస్తున్న ఆదిత్య యాజమాన్యానికి, మెకానికల్ విభాగం వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

మెకానికల్ విభాగం అధిపతి డా. భీమేష్ రెడ్డి మాట్లాడుతూ ఇది ఆదిత్య నిర్వహిస్తున్న ప్రోకార్టింగ్ ఎండురన్స్ ఛాంపియన్ సీజన్ 5 అని ఈ పోటీలలో పాల్గొన్న కళాశాల యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పోటీలలో బ్రేక్ టెస్ట్, ఇంజన్ టెస్ట్, డిజైన్ స్పీడ్ టెస్ట్ తదితర విభాగాలలో నిష్ణాతులైన న్యాయనిర్ణేతలు పరీక్షించి విజేతలను నిర్ణయిస్తారని విజేతలకు 4 లక్షల నగదు బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ పోటీలో పాల్గొనే విద్యార్థులకు వసతి,భోజన సదుపాయాలు సమకూర్చడం జరిగింది అని ఎటువంటి అసౌకర్యం జరగకుండా పూర్తి పారదర్శకంగా పోటీలు నిర్వహించే విధంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు డా. సతీష్ రెడ్డి తెలిపారు. బెలూన్లు ఎగరవేసి పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ యం.శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎం బి.శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సలర్ అకడమిక్స్ డాక్టర్ యస్ .రమాశ్రీ, రిజిస్టర్ డాక్టర్ జి.సురేష్, వివిధ విభాగాల డీన్లు, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ,ఎస్ డి వి వి .యస్ .భీమేశ్వర రెడ్డి ,కోఆర్డినేటర్స్ .కే .నాగ సురేష్, అద్దూరి సీతారామమూర్తి , యం .శంకర్ సాయి రామ్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# కోట మున్సిపాల్టీ మార్కెట్ ఆశీలు, కబేలా పాటలు ఖరారు

సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట పురపాలక సంఘం పరిధిలో 2025-26 సంవత్సరమునకు సంబంధించి మార్కెట్ ఆశీలు, మేకల కబేలా, పశువుల కబేలల భహిరంగ వేలం సోమవారం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ ఏ శ్రీవిద్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేలం పాటల్లో పలువురు పాతదారులు పాల్గొన్నారు. మార్కెట్ ఆశీలు వసూలుచేసుకుందుకు గాను రూ.15.90 లక్షలు హెచ్చుపాటను పి వేమవరం గ్రామానికి చెందిన క్రరి లోవమ్మ దక్కించుకొగా మేకల కబేల నిర్వహణకు రూ. 53వేలు హెచ్చు పాటతో సామర్లకోట కు చెందిన రొట్టా శ్రీనివాస్, పశువుల కబేల నిర్వహణకు రూ. 2.03 లక్షలకు సామర్లకోట కు చెందిన మొహమ్మద్ షఫీయుల్లా కైవసం చేసుకున్నారు. ఈ వేలం పాటలో మున్సిపల్ మేనేజర్, రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# సమస్యలు పరిష్కరించాలని శానిటేషన్ కార్మికులు ధర్నా






**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్నశానిటేషన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. సిఐటియు ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రంపచోడవరం సిఐటియు జిల్లా కార్యాలయం నుండి ర్యాలీగా వెళ్లి ఐటీడీఏ వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏ.శాంతి రాజు మాట్లాడుతూ సమాజంలో అట్టడుగున ఉన్నటువంటి పేద వర్గానికి చెందిన వారు శానిటేషన్ కార్మికులుగా పనిచేస్తూ పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచుతూ చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నారన్నారు. వారికి ఇచ్చేవి తక్కువ వేతనాలు అయినప్పటికీ నెలల తరబడి వేతనాలు పెండింగ్లో ఉండటం వలన కుటుంబాలను పోషించలేక చాలా అవస్థలు పడుతున్నారని, పలుమార్లు శానిటేషన్ కార్మికుల సమస్యల పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎన్ని వినతి పత్రాలు ఇచ్చిన సరే పూర్తిస్థాయిలో వారి సమస్యలు పరిష్కరించడంలో విఫలమవుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా బకాయిపడ్డ వేతనాలను వెంటనే చెల్లించాలని, ప్రతినెల 5వ తేదీలోపు వేతనాలు చెల్లించాలని, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని, సంవత్సరానికి రెండు జతల యూనిఫామ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కోసు విజయకుమారి, చోడి లక్ష్మీప్రసన్న, టి.రాజమణి, పి.భారతి, పరద లక్ష్మి కుమారి, బి.రత్నకుమారి, పి.విజయలక్ష్మి పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు..



**ఆలమూరు, మేజర్న్యూస్ :**2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా మొదలయ్యాయి. ఆలమూరు మండలంలో మొత్తం మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు ఎంఈఓ 1 బి అప్పాజీ తెలిపారు. అన్ని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలకు చెందిన మొత్తం 684 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావలసి ఉండగా 682 మంది హాజరయ్యారన్నారు. మిగిలిన ఇద్దరు విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదన్నారు. తొలి పరిక్ష కావడంతో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ సిబ్బంది పటిష్ట బందోబస్తుతోపాటు 144 సెక్షన్ అమలు చేశారు.పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు విద్యాశాఖ అధికారులు తగిన చర్యలు చేపట్టారు. పరీక్షా కేంద్రాల్లోకి విద్యార్థులు స్మార్ట్ ఫోన్, స్మార్ట్ వాచీలు, ఇతర ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు లోపలకు తీసుకెళ్లకుండా క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరమే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించారు. అలాగే వేసవికాలం దృష్టిలో పెట్టుకుని విద్యార్థులకు మంచినీటి సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. పరీక్షా పత్రాలను పోలీస్ స్టేషన్ నుంచి పరీక్షా కేంద్రాలకు తరలించి, పరీక్ష పూర్తయిన అనంతరం జవాబు పత్రాలను పోస్ట్ ఆఫీస్ లో డిపాజిట్ చేసేంతవరకు పోలీస్ సిబ్బంది ఎస్కార్ట్ సౌకర్యం కల్పించారు.

# పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు మధ్య పదో తరగతి పరీక్షలు



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు మధ్య పదో తరగతి పరీక్షలు సోమవారంతో ప్రారంభమయ్యాయి. కొవ్వూరు పట్టణ మరియు మండల పరిధిలో పది పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. పట్టణ పరిధిలో ఏడు పరీక్ష కేంద్రాలు మండల పరిధిలో మూడు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా 1272 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావలసి ఉండగా 1250 మంది విద్యార్థులు మాత్రమే సోమవారం తెలుగు పరీక్షకు హాజరయ్యారు 22 మంది విద్యార్థులు డైరాజరయ్యారు.పరీక్ష కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు పోలీస్ బందోబస్తుతో మొదటి రోజు పరీక్షలు ప్రసాదంగా జరిగాయి. ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:45 నిమిషముల వరకు పరీక్షలు జరిగాయి. విద్యార్థిని విద్యార్థులు ఉదయం 8:30 గంటలకే పరీక్ష కేంద్రాలకు చేరుకొని వారికి కేటాయించిన రూములలో వారు పరీక్షలను వ్రాశారు.

# భవిత సెంటర్ను తనిఖీ చేసిన సీఎంఓ



**సామర్లకోట,మేజర్న్యూస్ :** సామర్లకోట మండలంలోని భవిత సెంటర్ను సెక్టోరియాల్ ఆఫీసర్ సీఎంఓ చామంతి నాగేశ్వర రావు , మండల విద్యాశాఖధికారి 2పి.పుల్లయ్యతో కలిసి సోమవారం పరిశీలించారు. భవిత సెంటర్కు హాజరు అవ్వు విద్యార్థులు గురించి వివరములను అడిగి తెలిసికున్నారు.

మరియు విద్యార్థులు మధ్యాహ్నం భోజనంను కూడా పరిశీలించడం అయినది భవిత సెంటర్ టీచర్స్ అనిత, పద్మావతి ఫిజియోథెరపిస్ట్అపర్ణ పాల్గొన్నారు.

# నాటు సారా నిర్మూలనే లక్ష్యంగా నవోదయం 2.0



**అమలాపురం, మేజర్ న్యూస్ :** నాటు సారా నిర్మూలనే లక్ష్యంగా నవోదయం 2.0 కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. సోమవారం అమలాపురం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు ప్రొహిబిషన్ & ఎక్సైజ్ శాఖ ముద్రించిన నవోదయం 2.0 గోడపత్రికను జిల్లా కలెక్టర్ ఎక్సైజ్ శాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నాటు సారా తాగడం మూలంగా ఎంతోమంది చిన్న వయసులోనే ప్రాణాలు కోల్పోతున్నారని.. దీనివల్ల కుటుంబాలు చిన్నాభిన్నమై సామాజికంగా ఆర్థికంగా వీధిన పడుతున్నాయన్నారు. దీన్ని గుర్తించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాటు సంపూర్ణ నిర్మూలన ధ్యేయంగా నవోదయం 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించింది అన్నారు. నవోదయం 2.0 కార్యక్రమాల ద్వారా నాటు సారా దుష్ఫలితాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం, నాటు సారాకు బానిసలు అయిన వారికి పునరావాసం కల్పించడం, నాటు సారా అమ్మకమే వృత్తిగా జీవించే వారికి ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వం యొక్క ముఖ్య లక్ష్యమని తెలిపారు. నాటు సారా అపరిశుభ్రమైన వాతావరణంలో, అశాస్త్రీయమైన పద్ధతులతో అనుభవం లేని వ్యక్తులచే తయారు చేయబడుతుంది.. ఇటువంటి నాటు సారాను తాగితే చనిపోయే ప్రమాదం ఎక్కువగా ఉంటుందన్నారు. జిల్లాలో ఎవరైనా నాటు సారా తయారుచేసినా, రవాణా చేసినా, నిల్వచేసినా, అమ్మకాలు జరిపినా చట్టరీత్యా నేరమని ప్రొహిబిషన్ చట్టం ప్రకారం 8 సంవత్సరాల జైలు శిక్ష, ఐదు లక్షల రూపాయల వరకు జరిమానా విధించబడునని కలెక్టర్ హెచ్చరించారు. నాటు సారా తయారీకి అవసరమైన ముడి పదార్థాలైన బెల్లం, నవసార మొదలైన వాటిని సరఫరా చేయడం కూడా చట్టరీత్యా నేరమన్నారు. జిల్లాలోని పౌరులందరికీ అవగాహన కల్పించి జిల్లాను నాటు సారా రహిత జిల్లాగా తీర్చిదిద్దే విధంగా అధికారులందరూ కృషి కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఎవరైనా నాటు సారా విక్రయిస్తున్నట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 14405 కి సమాచారం అందివ్వాలని జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ ఈ.కె.యస్.యస్.కె.డి.వి. ప్రసాద్ తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. అనంతరం నాటు సారా రైతు సమాజం దిశగా జిల్లాని తద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుదామంటూ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిడి డిఆర్డిఏ డాక్టర్ శివ శంకర్ ప్రసాద్, జిల్లా అటవీ అధికారి ఎంవి ప్రసాద్ రావు, ఏ.ఈ.ఎస్.జి. అమరబాబు, అమలాపురం, రాజోలు, రామచంద్రపురం, కొత్తపేట ఎక్సైజ్ సీఐలు వి.సత్యనారాయణ, కే.వీరబాబు, పి.శ్రీనివాసులు, కే.కాత్యాయని, ఎల్.చిరంజీవి, రెవెన్యూ పోలీస్ ఎక్సైజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు

**– పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జిల్లాలో అన్ని పరీక్ష కేంద్రాల్లోనూ పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కాకినాడ పట్టణంలోని పదోతరగతి పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కాకినాడ సాలిపేట వద్ద ఉన్న పైడా సత్యరాజు మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల, గాంధీనగర్ లోని మహాత్మా గాంధీ మున్సిపల్ హై స్కూల్ లో జరుగుతున్న పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పరిశీలించారు. పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండ్లతో మాట్లాడి విద్యార్థుల హాజరు వివరాలు ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా నేటి నుంచి ప్రారంభమైన పదో తరగతి పరీక్షలకు 28,963 మంది విద్యార్థులకోసం 142 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. తొలిరోజు తెలుగు పేపర్ పరీక్ష అన్ని పరీక్షా కేంద్రాల్లోనూ ప్రశాంతంగా జరుగుతుందని ఆయన తెలిపారు. విద్యార్థులు అందరు నిర్దేశించిన సమయం కంటే ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. నిబంధనల ప్రకారం విద్యార్థులు తమ వెంట మొబైల్ ఫోన్లు, ఎటువంటి పేపర్లు తీసుకువెళ్లడానికి వీలు లేదన్నారు. ఎండ వేడి ఎక్కువగా ఉన్న నేపథ్యంలో విద్యార్థులు ఎక్కువగా మంచినీరు తీసుకోవాలన్నారు. తగు ఆహార జాగ్రత్తలు పాటిస్తూ మంచిగా అన్ని పరీక్షలు రాయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కోరారు.

# అన్నవరం-బాపట్ల మధ్య కోస్టల్ రైల్వే కారిడార్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

**– లోక్ సభలో కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ డిమాండ్**
**– సానుకూలంగా స్పందించిన కేంద్ర రైల్వే శాఖ**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా అన్నవరం నుండి బాపట్ల వరకు కోస్టల్ రైల్వే కారిడార్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ కోరారు. సోమవారం లోక్ సభలో రైల్వే శాఖ డిమాండ్స్ ఫర్ గ్రాంట్స్‌పై జరిగిన చర్చలో భాగంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 947 కి.మీ. సుదీర తీర ప్రాంతం, భారీ ఎగుమతులతో ప్రధాన పోర్టులు ఉన్నప్పటికీ రైల్వే కారిడార్ లేకపోవడం వల్ల వాణిజ్యం, లాజిస్టిక్స్‌తోపాటు ప్రాంతీయ పోర్టుల అనుసంధానంలో ఆటంకాలు ఎదురవుతున్నాయని తెలిపారు, దీన్ని అధిగమించేందుకు ఆంధ్రప్రదేశ్‌లో కాకినాడ, మచిలీపట్నం, నిజాంపట్నం ఓడ రేవులను అనుసంధానం చేస్తూ త్వరితగతిన కోస్టల్ కారిడార్ ఏర్పాటు చేస్తే సరుకు రవాణా సులభతరం అవ్వడంతో పాటు వ్యవసాయరంగం, సీ ఫుడ్స్ ఎగుమతులకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.

కేవలం 30 కి.మీ. కొత్త రైల్వే ట్రాక్, తక్కువ పెట్టుబడితో కోస్టల్ కారిడార్ పూర్తయ్యే అవకాశం ఉందని తద్వారా కాకినాడ వాసుల చిరకాల వాంఛ అయిన రైల్వే మెయిల్ లైన్ డిమాండ్ కూడా నెరవేరుతుందని, అలాగే కారిడార్ పూర్తయితే బొగ్గుపై ఆధారపడడం తగ్గడంతో పాటు, రైల్వే సరుకు రవాణా సులభతరం అవుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి,వికసిత్ భారత్ 2047 ను దృష్టిలో ఉంచుకొని కేంద్ర రైల్వే శాఖ చొరవ తీసుకొని కోస్టల్ కారిడార్ ప్రాజెక్ట్ పై త్వరితగతిన అధ్యయనం చేయాలని కోరారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక కృషితో కేంద్ర ప్రభుత్వం విశాఖ కేంద్రంగా సౌత్ కోస్టల్ రైల్వే జోన్ ఏర్పాటు చేయడంతోపాటు, రాజధాని అమరావతికి కొత్త రైల్వే లైన్, రైల్వే బడ్జెట్లో ఏపీకి అత్యధికంగా రూ.9,417 కోట్లు కేటాయింపులు చేయడం పట్ల ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళల్లో కీళ్ల నొప్పులు అధికం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కీళ్ల నొప్పులు మహిళల్లో అధికమని అయితే తొలి దశలోనే గుర్తిస్తే మందులతో పూర్తిగా నియంత్రించవచ్చని పీఎంపీ వైద్యులు కుమార్ యాదవ్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఉచిత వైద్య శిబిరాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. జన్యుపరమైన కారణాల వలన ఈ వ్యాధి వస్తుంది అని అన్నారు. కీళ్లలో నొప్పి లేదా వాపు చర్మంపై ఎర్రటి మచ్చలు, ఎక్కువగా జుట్టు రాలడం, దీర్ఘకాలిక జ్వరం, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం, రక్త కణాలు తగ్గడం, కండరాల బలహీనత వ్యాధి లక్షణాలు అని అన్నారు. దీని నివారణకు గాను పౌష్టికాహారం తీసుకోవాలని, క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని, ఒత్తిడిని అధిగమించాలని కుమార్ యాదవ్ తెలిపారు. అనంతరం బీపీ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్,చింతపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వైద్యమిత్రాలను పర్మినెంట్ చేయండి

**– వైద్యమిత్రాల సమస్యలను తక్షణమే పరిష్కరించండి**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఏపీ ఆరోగ్య మిత్ర కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా కాకినాడలో స్థానిక డిఎంహెచ్ఓ కార్యాలయం వద్ద శాంతియుతంగా వైద్యమిత్రాల సమస్యలు పరిష్కరించాలని నిరసన చేయడం జరిగింది. ఈ నిరసనలో ముఖ్యఅతిథిగా వల్లూరి బంగారు శ్రీ, ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా అధ్యక్షులు వనచర్ల వీరభద్రరావు, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ లు మాట్లాడుతూ ప్రభుత్వాలు వైద్య సేవలో ప్రవేశపెట్టిన అన్ని పథకాలు ప్రజలకు చేరేందుకు కీలకపాత్ర వహిస్తున్న ఆరోగ్య మిత్రుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, పెరుగుతున్న అధిక ధరలకు అనుగుణంగా సమాన పనికి సమాన వేతనం కనీస వేతనాలు 35 వేల రూపాయలు మంజూరు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటైర్మెంట్, మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ప్రమాదాల్లో, అనారోగ్యాల్లో మృతి చెందిన మిత్రులకు 15 లక్షలు ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయాలని, సుమారు17 సంవత్సరాలుగా పనిచేస్తున్న వారందరి సీనియారిటీని బట్టి సర్వీస్ స్కేల్ పెంచి జీతాలు మంజూరు చేయాలని, ఎన్టీఆర్ వైద్యమిత్రాలను తక్షణమే పర్మనెంట్ చేయాలని వారన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, మాకు మంచి జరుగుతుందని, మంచి ప్రభుత్వం వచ్చిందని మేము ఆశిస్తున్నామని వారు అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అన్నిసంక్షేమ పథకాలు ఎన్టీఆర్ ఎన్టీఆర్ వైద్యమిత్రాలకు వర్తించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని వారన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా మా సేవలను గుర్తించి మా ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని మాకు ఉద్యోగ భద్రత కల్పించి, జీతాలు పెంచి మా కుటుంబాలను ఆదుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎండి ఖాజా మొహిద్దీన్, వీరుద. వీరబాబు, ఏ.దుర్గాప్రసాద్, తులసీదేవి, కే.సత్యవతి, యామిని కృష్ణ, అనిల్ కుమార్ తదితరులు జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో ఉన్న వైద్య మిత్రులు అందరూ పాల్గొన్నారు. వైద్య మిత్రులకు మద్దతుగా ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సెక్యూరిటీ గార్డ్ వర్కర్స్ యూనియన్ రామయ్య, అనిల్ మద్దతు తెలియజేశారు.

# వెదురుతో నూతన ఉత్పత్తుల ఆవిష్కరణ దిశగా రైతులు, వ్యాపారులు నైపుణ్యం పెంచుకోవలసిన ఆవశ్యకత ఉంది

**–చీఫ్ కన్సర్వేటరీ ఆఫ్ ఫారెస్ట్స్ – బిఎన్ఎన్ మూర్తి**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** వెదురుని పురాతన పద్ధతిలో ఉపయోగించే దశ నుండి ఆధునిక కాలంకు అనుగుణంగా నూతనంగా అభివృద్ధి అయ్యే వివిధ ఉత్పత్తుల ఆవిష్కరణ దిశగా రైతులు , వ్యాపారులు నైపుణ్యం పెంచుకోవలసిన ఆవశ్యకత ఉందని చీఫ్ కన్సర్వేటరీ ఆఫ్ ఫారెస్ట్స్ – బిఎన్ఎన్ మూర్తి అన్నారు. సోమవారం లాలాచెరువు అటవీశాఖ కార్యాలయంలో వెదురుసాగు విస్తీర్ణం పెంచడం పై ఔత్సాహిక రైతులు, ట్రేడర్స్ లతో వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా బి ఎన్ ఎన్ మూర్తి మాట్లాడుతూ, వెదురు యొక్క ప్రాధాన్యతను ప్రతి ఒక్కరు అవగా హన పరుచుకుని వెదురు పంటను పెంచే విధంగా తయార వ్వాలని పిలుపునిచ్చారు. వెదురు కర్రతో నూతన ఆవిష్కరణలు చేపట్టి చేతి వృత్తిదారులు నైపుణ్యం పెంచుకోవాలని, అందుకు అందుబాటులో ఉన్న సాంకేతికత పరిజ్ఞానం పెంచుకోవాలని తెలిపారు. వెదురు బద్దలతో తయారు చేసే ఉత్పత్తుల ఆవిష్కరణ దిశగా రానున్న రోజుల్లో గ్రామస్థాయిలో శిక్షణా తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. వెదురులో మేలైన రకాలు, సాగుకు వాటిని తగిన మార్కెటింగ్, విక్రయించే మార్గం పై రైతుల అవగాహన కల్పించుకోవాలని తెలిపారు. అకాడమీ డైరెక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ వెదురు ఒక చెట్టు జాతి క్రింద పరిగణించడం వల్ల రైతులు చాలా ఇబ్బందులు పడేవారని , అటవీ చట్టాన్ని సవరణ చేసి వెదురు చెట్టు జాతులు నుండి గడ్డి జాతి గా కేంద్ర ప్రభుత్వం చట్ట సవరణ చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నేషనల్ బాంబో మిషన్ ను ఏర్పాటు చేసి, రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ లో కూడా బాంబో మిషన్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులకు రానున్న రోజుల్లో వెదురు పంట మంచి ఆదాయ వనరుగా, దిక్సూచిగా నిలుస్తుందన్నారు. పాత పద్ధతుల్లో బుట్టలు , తట్టలు , నిచ్చెనలు చేసే దగ్గర నుండి ప్రస్తుతం ప్రత్యామ్నాయ మార్గంగా భవనాల నిర్మాణాలు, బాంబో హెూటల్స్, రిసార్ట్స్ వెదురు కర్రలతో ఏర్పాటు చేయొచ్చని తెలిపారు. వెదురు సాగు విస్తీర్ణం పెంచడం కోసం రైతులని ప్రోత్సహించి, శిక్షణ తరగతులు నిర్వహించ నున్నట్లు తెలిపారు. అటవీ సంరక్షణ కోసం పర్యావరణ పరిరక్షణ కోసం వెదురు కర్రతో నిర్మాణాలు చేపట్టే దిశగా అడుగులు వేయాలని కోరారు. కాన్ బేక్ కంపెనీకి చెందిన చైర్మన్, కో ఫౌండర్, మహా రాష్ట్ర, సింధురు జిల్లా కి చెందిన సంజీవ్ శశికాంత్ కార్పే, మాట్లాడుతూ గడిచిన 21 సంవత్సరాలు నుండి వెదురుపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. రైతులకు అవగాహన కల్పిస్తే మొదట్లో 22 మందితో ప్రారంభించిన కంపెనీ సుమారు పది వేల మంది కార్మికులతో అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారం ఎం తో ఉందని తెలిపారు. వెదు రుతో హెూటల్, రిసార్ట్స్ నిర్మించడం జరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పార్ల మెంట్ భవనంలో విధులు కర్లతో నిర్మించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్, రవీంద్ర ధామ, ఆర్. శ్రీనివాస్, ఉద్యానవన శాఖ అధికారి, డి.సుధీర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నైట్రోసమైన్‌ల నిర్మూలిద్దాం... క్యాన్సర్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**–అంతర్జాతీయ సెమినార్‌లో వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ**



**రాజానగరం,మేజర్‌న్యూస్ :** ఫార్మాస్యూటికల్స్‌లో నైట్రోసమైన్‌ల నిర్మూలిస్తూ.. క్యాన్సర్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ అన్నారు. సోమవారం ఆదికవి నన్నయ యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్‌లో "కంట్రోల్ ఆఫ్ నిట్రోసామినేష్ ఇన్ ఫార్మస్యూటికల్స్ అండ్ అనలిటికల్ టెస్టింగ్" అనే అంశంపై డిపార్టుమెంట్ ఆఫ్ కెమిస్ట్రీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ సెమినార్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ, అమెరికాలోని సైజెన్ ఫార్మాసూటికల్స్ క్వాలిటీ అస్యూరెన్స్ డైరెక్టర్ డా. విష్ణు మారిశెట్టి, నన్నయ యూనివర్సిటీ కెమిస్ట్రీ ఆచార్య బి.జగన్మోహనరెడ్డి, అమెరికా లోని కెమ్ టెక్స్ లాబొరేటరీస్ సైంటిస్ట్ డా.నరేష్ కటారి, మాలేషియా ఐ.ఎన్.టి.ఐ. ఇంటర్నేషనల్ యూనివర్సిటీ డా.వి.రవి, ఆంధ్ర యూనివర్సిటీ కెమిస్ట్రీ ప్రొఫెసర్ ఎస్.పాల్ డగ్లస్, ఎన్.ఐ.టి. కెమిస్ట్రీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.అమరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా.పి.విజయనిర్మల హాజరై జ్యోతిప్రజ్వలన చేసి సెమినార్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ "ఫార్మాస్యూటికల్స్ మరియు అనలిటికల్ టెస్టింగ్‌లో నైట్రోసమైన్‌ల నియంత్రణ" అనే అతి ముఖ్యమైన అంశంపై అంతర్జాతీయ సెమినార్ ను నిర్వహిస్తున్న నిర్వహకులను అభినందించారు. మన ప్రపంచం ఇప్పుడు క్యాన్సర్ అనే కోలుకోలేని వ్యాధితో బాధపడుతోందని, జీవనశైలి, ఆహారం, పొగాకు వాడకం, ఆల్కహాల్ వంటి అనేక కారణాలు ఉన్నప్పటికీ, మరొక ముఖ్యమైన కారణం కలుషితమైన మందుల వాడకం అని గుర్తు చేశారు. నైట్రోసమైన్‌ల వంటి కొన్ని విషపూరిత మలినాలు ఆందోళన కలిగించేవిగా నిరూపించబడ్డాయన్నారు. క్యాన్సర్‌కు దారితీసే డి.ఎన్.ఎ. ని మారుస్తుందని చెప్పారు. రోగులు ఉపయోగించే ఔషధం కాబట్టి, రోగి యొక్క భద్రత చాలా ఆందోళన కలిగిస్తుందన్నారు. నేడు ఫార్మాస్యూటికల్ ప్రపంచం రోగి ఆరోగ్యాన్ని కాపాడే నైట్రోసమైన్ ఫ్రీ మెడిసిన్‌ను అభివృద్ధి చేయడం ద్వారా అక్కడ నియంత్రణలను ఏర్పాటు చేయడానికి బమింగ్ టాపిక్‌పై పని చేస్తోందని అన్నారు. మందుల వాడకంలో లోపం కారణంగా తన స్నేహితురాలి ఇంట జరిగిన మరణాన్ని ప్రస్తావిస్తూ, మందుల వాడకంలో నియంత్రణ ఉండాలన్నారు. ఫార్మాస్యూటికల్స్ మరియు అనలిటికల్ టెస్టింగ్‌లో నైట్రోసమైన్‌ల నియంత్రణ లేదా నిర్మూలించడం ద్వారా క్యాన్సర్ రహిత సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని తెలియజేశారు.అమెరికాలోని సైజెన్ ఫార్మాసూటికల్స్ క్వాలిటీ అస్యూరెన్స్ డైరెక్టర్ డా. విష్ణు మారిశెట్టి మాట్లాడుతూ కాన్సినో జెనిక్ పొటెన్సీ క్యాలిక్యులేషన్స్ మరియు రిస్క్ మిటిగేషన్ అండ్ కంట్రోల్ ఆఫ్ నైట్రోసమైన్స్ ఇన్ ఫార్మలేషన్ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ అందించారు. నన్నయ యూనివర్సిటీ కెమిస్ట్రీ ఆచార్య బి.జగన్మోహనరెడ్డి మాట్లాడుతూ నైట్రోసమైన్స్ పరిచయం మరియు వివిధ రకాల ఔషదాలలో ఈ నైట్రోసమైన్స్ ఉండే అవకాశాలను సవివరంగా తెలియపరిచారు. అమెరికా లోని కెమ్ టెక్స్ లాబొరేటరీస్ సైంటిస్ట్ డా.నరేష్ కటారి మాట్లాడుతూ నైట్రోసమైన్స్ ఫార్మేషన్ అండ్ ఎనలిటికల్ టెస్టింగ్ అనే అంశంపై అమెరికా నుండి ఆన్లైన్ ద్వారా ఉపన్యసించారు. మాలేషియా ఐ.ఎన్.టి.ఐ. ఇంటర్నేషనల్ యూనివర్సిటీ డా.వి.రవి మాట్లాడుతూ నైట్రోసమైన్ కంట్రోల్స్ ఇన్ డ్రగ్ సింథసిస్ అనే పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. నన్నయ యూనివర్సిటీ, గీతం యూనివర్సిటీ నుండి పెర్కిన్ ఎల్మర్ సంస్థల నుండి 12 మంది అభ్యర్థులు పోస్టర్ ప్రెజెంటేషన్ చేశారు. వీరికి సర్టిఫికెట్లను అందజేశారు. ఆంధ్ర యూనివర్సిటీ కెమిస్ట్రీ ప్రొఫెసర్ ఎస్.పాల్ డగ్లస్, ఎన్.ఐ.టి. కెమిస్ట్రీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.అమరేందర్ రెడ్డి పోస్టర్ ప్రెజెంటేషన్ కు జడ్జీలుగా వ్యవహరించారు. చక్కని సెమినార్ ను నిర్వహించిన నిర్వహకులను ప్రిన్సిపాల్ డా.పి.విజయనిర్మల అభినందించారు. అనంతరం అతిథులను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సెమినార్ కన్వీనర్ ఆచార్య బి.జగన్మోహన్ రెడ్డి, కెమిస్ట్రీ విభాగాధిపతి డా.కె.దీప్తి, అధ్యాపకులు డా.ఎస్.రామకృష్ణ, డా.సిహెచ్.మురళీకృష్ణ, డా.సిహెచ్.వెంకట పద్మరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాలు ఇవ్వలేదు కనీసం నిరుద్యోగ భృతి అయినా ఇవ్వండి

**– ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వై.బాబి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ గీత**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలో భాగంగా 3000 రూపాయలు నిరుద్యోగ భృతి ఇవ్వాలని ధర్నా నిర్వహించారు. అనంతరం కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు నిరుద్యోగులకు అండగా ఉంటామని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని, లేకుంటే 3000 రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం పూర్తవుతున్న ఆ ఊసే లేదని, ఉద్యోగాలు ఇవ్వలేదు కనీసం నిరుద్యోగ భృతి ఇవ్వాలని అన్నారు. అలాగే తల్లికి వందనం పేరుతో ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ సంవత్సరానికి 15,000 రూపాయలు చొప్పున ఇస్తామని అన్నారు, ఇప్పటికే ఇంటర్ పరీక్షలు పూర్తయ్యాయి, పదవ తరగతి పరీక్షలు మొదలయ్యాయి, ఆ డబ్బులు 15000 రూపాయలు ఎప్పుడు ఇస్తారని డిమాండ్ చేశారు. మధ్యతరగతి తల్లిదండ్రులు తల్లికి వందనం రాదేమో అని నిరుత్సాహ పడుతున్నారు, ఆ డబ్బులు వస్తాయని ఆశతో చిన్నపాటి ప్రైవేట్ స్కూళ్లలో చదివించుకున్నామని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు, వెంటనే తల్లికి వందనం కూడా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు ఎం.వీరబాబు, గోనెల నాగభూషణం, బోండా మైకేల్, పి.ప్రసాద్, నాని సూరంపూడి తదితరులు పాల్గొన్నారు.

# పెరవలి డిస్ట్రిబ్యూటరీ కమిటీ పరిధిలో నీటి వినియోగం సమస్యలపై సమావేశం

**– అధ్యక్షత వహించిన డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ బూరుగుపల్లి శ్రీనివాస్**



**పెరవలి, మేజర్ న్యూస్ :** పెరవలి డిస్ట్రిబ్యూటర్ పరిధిలోని అన్ని నీటి వినియోగదారుల సంఘాల అధ్యక్షుల సమావేశం మార్చి 17వ తేదీ సోమవారం పెరవలి లాక్ కాంపౌండ్ లో డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ బూరుగుపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో పెరవలి డిస్ట్రిబ్యూటర్ పరిధిలోని నీటి వినియోగం,వ్యవసాయ నీటి సమస్యలు, వాటి పరిష్కార మార్గాలు మరియు ఇతర సంబంధిత అంశాలపై సమగ్రంగా చర్చించారు. అన్ని సంఘాల అధ్యక్షులు తమ సూచనలు, సలహాలు తెలియజేసి, సమస్యల పరిష్కారానికి సహకారంఅందించారు.సమావేశంలో తీసుకున్న ముఖ్య నిర్ణయాలు: పెరవలి లాక్ కాంపౌండ్ పరిసరాలను శుభ్రం చేసి, మొక్కలు నాటాలని నిర్ణయం తీసుకున్నారు.అన్ని సంఘాల పరిధిలోని చెత్త, తుడుచు మరియు పుడుకనీ తొలగించాలని తీర్మానించారు.

అవసరమైన ప్రాంతాల్లో గోడలు నిర్మించడం,మరమ్మత్తులు చేయడం మరియు రీపాయిర్ పనులు చేపట్టాలనినిర్ణయించారు.వివిధ సమస్యలపై చర్చ జరిపి, తగిన పరిష్కారాలు అమలుచేయాలని సూచించారు.సమావేశానికి హాజరైన అధికారులు మరియు సంఘాధ్యక్షులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (నరసపురం) చ.వెంకట నారాయణ, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఇరిగేషన్ సెక్షన్, పెరవలి) ఎన్. బాల మురళీకృష్ణ పాల్గొన్నారు. పెరవలి సంఘ అధ్యక్షులు గుణ్ణంపట్టాభిరామ్, తణుకు సంఘ అధ్యక్షుడు నందిన వెంకటేశ్వరరావు, టి. వేమవరం అధ్యక్షుడు నల్ల బాస్కరరావు, పేకేరు అధ్యక్షుడు నల్ల సురేంద్ర, ఖండవల్లి సంఘ అధ్యక్షుడు అడ్డగళ్ల శ్రీరామమూర్తి, ఉండ్రాజవరం సంఘ అధ్యక్షుడు రామదాసు, ఇరగవరం అధ్యక్షుడు మల్లుల బాస్కరరావుతదితరులు హాజరయ్యారు.

# విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి





రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థులకు ప్రశాంతమైన వాతావరణం కలిగించాలని, వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం రంపచోడవరం ప్రభుత్వ హైస్కూల్లో పదో తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రాన్ని ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు.ఈసందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ నుండి ఈనెల 31వ తేదీ వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జరుగుతాయని ఆయన తెలిపారు. ఏజెన్సీలో అన్ని పదో తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రాలలో విద్యార్థులు మంచి వాతావరణంలో పరీక్షలు రాసే విధంగా వెలుతురు, ఫ్యాన్లు, త్రాగునీరు అన్ని చోట్ల ఏర్పాట్లు చేయాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో పరీక్షలు రాసే విద్యార్థులు పరీక్ష సమయానికి ముందు పరీక్ష కేంద్రాలకు సకాలంలో హాజరు అవ్వాలన్నారు. ఏజెన్సీలో పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా ఎటువంటి ఇబ్బందులకు తావు లేకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వెంట సహాయ గిరిజన సంక్షేమ శాఖ అధికారిని సిహెచ్ రామ తులసి ఉన్నారు.

# ప్రశాంతంగా తొలిరోజు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు

**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట మండలంలో సోమవారం నుండి పదో తరగతి పది పరీక్షా కేంద్రాల వద్ద జరుగుతున్న తొలి రోజు తెలుగు పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు మండల విద్యాశాఖ అధికారి శ్రీవై శివరామ కృష్ణయ్య తెలిపినారు. వివరాల్లోకెళ్తే ప్రారంభమైన పదో తరగతి పబ్లిక్ పరీక్ష లు సామర్లకోట మండలంలో 10 కేంద్రాల వద్ద జరుగుతున్న విషయం మనకు అందరికీ తెలిసినదే. ఈరోజు ప్రారంభమైన పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో తెలుగు పరీక్ష మండలంలో 10 కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిసినట్లు విద్యాశాఖ అధికారి వారు తెలిపినారు. ఈరోజు జరిగిన పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో తెలుగు పరీక్ష గాను 1499 మంది రెగ్యులర్ విద్యార్థిని, విద్యార్థులకు గాను 1491 మంది హాజరు కావడం జరిగింది.

ఎనిమిది మంది విద్యార్థులు ఈరోజు జరిగిన తెలుగు పరీక్షకు గైరాజర్ కావడం జరిగింది. అలాగే ఈ సంవత్సరం కంపార్ట్మెంటల్ (ఒక సబ్జెక్ట్ ఫెయిల్) నుండి 23 మంది విద్యార్థిని, విద్యార్థులకు 17 మంది హాజరు కావడం జరిగింది. అలాగే 6 మంది ఆబ్సెంట కావడం జరిగింది. ఈరోజు పరీక్ష జరుగుతున్న సామర్లకోటలో గవర్నమెంట్ స్కూల్ జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలను, యార్లగడ్డ అక్కిరాజు మున్సిపల్ స్కూల్ ఉన్నత పాఠశాలను మరియు అయోధ్య రామపురం నందు గల బచ్చు ఫౌండేషన్ ఉన్నత పాఠశాలను, సామర్లకోట మండలం రూరల్ కు సంబంధించి వేట్లపాలెం గ్రామం నందుగల రెండు పరీక్ష కేంద్రాలను ఆర్ జె డి మేడం జి నాగమణి సందర్శించి పరీక్ష జరుగుతున్న వాతావరణం ని పరిశీలించి సంతృప్తిని వ్యక్త పరచడం జరిగింది. అంతేకాక తను సందర్శించిన ఆరు పరీక్షా కేంద్రాల వద్ద జరిగిన అన్ని ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగింది. ఒక ప్రతి పరీక్ష కేంద్రం వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని , అంతేకాకుండా ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఒక ఏఎన్ఎం వైద్య సిబ్బంది అత్యవసర పరిస్థితి నిమిత్తం ఏర్పాటు చేయడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి వై శివరామ కృష్ణయ్య తెలిపినారు.


# రీ సర్వే నిర్వహణలో అలసత్వం వహించరాదు

**– అసిస్టెంట్ కలెక్టర్ హెచ్.ఎస్.భావన, ఆర్డీఓ శ్రీరమణిలు**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** సోమవారం పెద్దాపురం రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో అసిస్టెంట్ కలెక్టర్ హెచ్.ఎస్.భావన, ఆర్డీఓ శ్రీరమణీలు డివిజన్ పరిధిలోని 11 మండలాల రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్లు, మండల సర్వేయర్లు, విలేజ్ సర్వేయర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కలెక్టర్, ఆర్డీఓ, డిఎస్–ఎల్ఓలు మాట్లాడుతూ గతంలో రీ సర్వే చేసినపుడు జరిగిన తప్పులు లేకుండా రీ సర్వే నిష్పక్షపాతంగా నిర్వహించాలని, వారు ఆదేశాలు జారీ చేశారు. అలాగే రీసర్వేలో వచ్చిన సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రీసర్వే డిటిలు, సర్వేయర్లు, ఆర్డీఓ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీ ప్రతినిధులతో తహశీల్దార్ సమావేశం



**పెద్దాపురంరూరల్,మేజర్న్యూస్ :** పెద్దాపురం నియోజకవర్గంలో ఎన్నికలకు సంబంధించి, నియోజకవర్గ పరిధిలోని అన్ని గుర్తింపు పొందిన జాతీయ మరియు రాష్ట్ర రాజకీయ పార్టీల ప్రతినిధులతో పెద్దాపురం తహశీల్దార్ మరియు అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారిణి సిహెచ్.వెంకటలక్ష్మి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బూత్ లెవెల్ ఆఫీసర్ల నియామకం, ఓటర్ల జాబితా నాణ్యత, స్వచ్ఛత, బిఎల్ఓల శిక్షణా కార్యక్రమం, సంబంధించి సమీక్షించడం జరిగింది. దీనిలో భాగంగా బిఎల్ఓల శిక్షణా కార్యక్రమాన్ని ఏప్రిల్ 15, 2025 నాటికి పూర్తి చేయాలని ఆమె తెలిపారు.

అలాగే పోలింగ్ కేంద్రాల వారీగా సమీక్ష చేపట్టి, పోలింగ్ బూత్‌లలో 800 నుంచి 1200 మందికి మించకుండా ఓటర్ల జాబితా రూపొందించడం, రెండు కి.మీ.ల లోపులో పోలింగ్ బూత్ ఉండే వవిధంగా ఏర్పాటు చేయడం, ప్రతీ ఓటరు నివాసం నుండి దూరంగా ఉండే పోలింగ్ కేంద్రాలు విలీనం చేయడం, సమీప పోలింగ్ కేంద్రాలకు ఓటర్లను మార్చడం ద్వారా, వచ్చే రెండు నెలల్లో పోలింగ్ కేంద్రాల హెతుబద్దీకరణ చేపట్టడం జరుగుతుందని, పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేసేటప్పుడు గ్రామీణ ప్రాంతాలలో ఓటింగ్ సౌలభ్యం కోసం సరైన ఎ.ఎం.ఎఫ్ ఉండేలా చూసుకోవాలని, ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు టిడిపి పట్టణాధ్యక్షుడు రంధి సత్యనారాయణ, సిపిఎం నాయకులు నీలపాల సూరిబాబు, డి.క్రాంతికుమార్, ఎలక్షన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కైలాస భూమిలో నీళ్ళ ట్యాంక్ ప్రారంభం



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్:** పెద్దాపురం మండలం, కట్టమూరు కైలాసభూమిల 3 వేల లీ. సామర్థ్యం గల నీళ్ళ ట్యాంక్‌ను పెద్దాపురం పట్టణానికి చెందిన తాళ్ళూరి సత్రం వారు రూ. లక్ష రూపాయలతో నిర్మించారు. ఈ సందర్భంగా సోమవారం సత్రం అధ్యక్షులు డా.తాళ్ళూరి శేఖర్ ప్రారంభించి, మాట్లాడుతూ, తాళ్ళూరి ట్రస్ట్ సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా నిత్యం భాగస్వామ్యం అవుతూ, గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని, తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తాళ్ళూరి సత్తిరాజు, శ్రీనివాస్, శక్తి రవితేజ, కామేష్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఆర్డీఓ శ్రీరమణి



**పెద్దాపురం,మేజర్న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న ఉభయ తెలుగు రాష్ట్రాలకు ప్రసిద్ధి చెందిన శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కె.శ్రీరమణి శ్రీ శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అసిస్టెంట్ కమీషనర్ పర్యవేక్షణలో వేదపండితులు అమ్మవారి దర్శనం కల్పించి, వేద ఆశీర్వచనాలు అందజేసి, అనంతరం ప్రసాదం అందజేశారు.

ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి. శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్ కుమార్, సిబ్బంది వెంకటరమణ, వరహాలు, లోవ, శివ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వం ప్రకటనలు తప్ప ఆచరణ శూన్యం

**– సిఐటీయు జిల్లా అధ్యక్షులు దువ్వా శేషుబాబ్జీ**




**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ప్రకటనలు తప్ప, ఆచరణలు శూన్యం అని, సిఐటీయు జిల్లా అధ్యక్షులు దువ్వా శేషుబాబ్జీ అన్నారు. సోమవారం పెద్దాపురం పట్టణంలో స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో సిఐటీయు జిల్లా కమిటి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కార్మికుల కోసం పట్టించుకున్న పాపాన పోలేదని, ఎన్నికల ముందు వేతనాల పెంపు కోసం భారీగా ప్రకటన చేసిన బాబు, పవన్‌లు దాని ఊసే ఎత్తడం లేదన్నారు. ఎన్నికల ముందు కరెంటు ఛార్జీలు పెంచడం దారుణమని ప్రకటించిన బాబు, పవన్‌లు, కరెంటు ఛార్జీలు పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతుంటే పట్టనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పంచాయతీరాజ్‌శాఖా మంత్రిగా ఉన్న పవన్‌కళ్యాణ్ శాఖలో పంచాయతీ వర్కర్స్‌కు ఆరు నెలలు– సంవత్సరం నుండి జీతాల బకాయిలు ఉన్నాయని, తక్షణం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యమాలను అణచాలని చూస్తూ గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందన్నారు. ఈ సమావేశంలో సిఐటీయు అఖిల భారత ఉపాధ్యక్షురాలు జి.బేబీరాణి, సిఐటీయు జిల్లా కార్యదర్శి చెక్కల రాజ్‌కుమార్, డి.క్రాంతికుమార్, పలివెల వీరబాబు, చంద్రావతి, రాజా, ఈశ్వరరావు, షేక్ పద్మ, శ్రీను, మేడిశెట్టి వెంకటరమణ, పద్మ, తదితరులు పాల్గొన్నారు.